

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట



శనివారం, మే 16, 2026 | పేజీలు :6


## జడ్చర్ల మున్సిపాలిటీలో ఏసీబీ సడన్ రైడ్..

రూ.50 వేల నగదు స్వాధీనం..?

– రికార్డుల పరిశీలన, సిబ్బందిపై విచారణతో కార్యాలయంలో కలకలం





## మండే ఎండలో జనగణన

**–ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులు –బడి బాట సాగేదెలా?**

ఉపాధ్యాయులంతా ప్రస్తుతం జనగణన విధుల్లో ఉన్నారు. మండు వేసవి ఎండలో ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం బడిబాట కార్యక్రమ షెడ్యూల్‌ను విడుదలచేసింది. ఓ వైపు మండుతున్న ఎండలు, మరోవైపు జనగణన విధులు నిర్వహిస్తుండగా, బడిబాటలో ఎలా పాల్గొనాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక'లో బాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించేలా విద్యాశాఖ ప్రణాళికను రూపొందించింది. గతంలో బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల ప్రారంభాని కంటే రెండు, మూడు రోజుల ముందు నుంచి ప్రారంభించి జూన్ 15వ తేదీ వరకు కొనసాగించేంది. ఈ ఏడాది విద్యా వారోత్సవాల్లో భాగంగా గురువారం నుంచే బడిబాట ప్రారంభించి విడతల వారీగా జూన్ 19 వరకు నిర్వహించేలా షెడ్యూల్ రూపొం దించింది. 90శాతం ఉపాధ్యాయులు జనగణన విధుల్లో ఉన్నారు. 36 ప్రశ్నలతో కూడిన జనగణన వివరాలను ఇంటింటికీ తిరిగి నమో దుచేస్తున్నారు. దీనికితోడు ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో బడిబాట కొనసాగించడంపై ఉపాధ్యాయులు తర్జనబర్జన పడుతున్నారు.

**నెల రోజుల పాటు జనగణన**

జనగణన విధులను ఉపాధ్యాయులు నెలరోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఉపాధ్యాయుల్లో అయోమ యం నెలకొంది. విధుల్లో

## ఎస్ఎస్‌సీ తర్వాత ఉన్నత విద్యపై దృష్టి పెట్టాలి


- విద్యార్థులు భవిష్యత్తును నిర్మించుకోవాలి
- మహబూబ్‌నగర్,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



## ఇసుక రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలి

నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి

జిల్లాలో ఇసుక లభ్యత గల పది రీచ్ లను నుంచి మన ఇసుక మన వాహనం ద్వారా ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాశీడ్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గుర్తించిన పది ఇసుక రీచ్ ల నుంచి ఇసుక రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలన్నారు. గోటూరు, సమస్తా పూర్, నాగిరెడ్డి పల్లి, ఓబులాపురం 1,2, దాసర్ దొడ్డి, వడ్వాట్, అడవి సత్యారశీ, అమ్మపల్లి రీచ్ ల నుంచి మన ఇసుక – మన వాహనం ద్వారా ఇసుక రవాణా కు అనుమతులు ఇవ్వాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. ఇసుక బుకింగ్ అయిన వెంటనే త్వరగా డెలివరీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా గత వారం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు భూగర్భ జల వనరులు, రెవెన్యూ, నీటి పారుదల గనులు మరియు



# జడ్చర్ల మున్సిపాలిటీలో ఏసీబీ సడన్ రైడ్..

జడ్చర్ల మే 15 ( ప్రజా జ్యోతి )

జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలు మున్సిపల్ కార్యాలయ సిబ్బందిలో కలకలం రేపాయి. కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై గత కొంతకాలంగా వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ దాడులు చేపట్టినట్లు సమాచారం. తనిఖీల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలకు చెందిన ఫైళ్లు, లావాదేవీల రికార్డులు, అనుమతులకు సంబంధించిన పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు సిబ్బందిని విడివిడిగా ప్రశ్నిస్తూ కీలక వివరాలు సేకరించినట్లు తెలిసింది.

ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న ఓ కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ.50 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఆ నగదు మూలం ఏమిటి..? కార్యాలయానికి ఎందుకు తీసుకువచ్చారు..? అనే అంశాలపై అధికారులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు. నగదుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో ఏసీబీ అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, స్థానికులు పెద్ద ఎత్తున చేరుకుని పరిణామాలను గమనించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత కోసం ఇలాంటి తనిఖీలు అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఏసీబీ అధికారుల తనిఖీలు కొనసాగుతుండగా, మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. లంచం అడిగితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు.

### ఎస్ఎస్సీ తర్వాత ఉన్నత విద్యపై

# దృష్టి పెట్టాలి

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత కలిసి ఎస్ఎస్సీలో ముగ్గురు, ఇంటర్‌లో ముగ్గురు, క్రీడల్లో ముగ్గురు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 9 మంది జిల్లా టాపర్లకు రూ.10 వేల నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. అలాగే జిల్లాలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 57 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాతో సత్కరించి, ఆయా పాఠశాలల టాప్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమిష్టి కృషితో జిల్లాలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 92.70 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, నూటికి నూరు శాతం ఫలితాలు నమోదు చేసిన పాఠశాలలను ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్సీ తర్వాత విద్యార్థులు ఉన్నత విద్యపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాలికలు చదువు మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యా అవకాశాలపై మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ, ఎస్ఎస్సీ ఫలితాల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థి జీవితంలో ఎస్ఎస్సీ పరీక్షలు తొలి మెట్టని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు



కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్య విజయోత్సవాలు జిల్లాలో విద్యా ప్రగతికి దోహదపడుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 180 పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.ఎం.ఓ శ్రీనివాస్, జి.సి.డి.ఓ ఆశ్ర ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాకు ఆన్ లైన్ అనుమతులు ఇవ్వాలి

భూగర్భ శాస్త్ర విభాగాల అధికారులు సంయుక్తంగా ఈ నెల 11 నుంచి 13 వరకు ఇసుక ఉన్న ప్రాంతాలను తనిఖీ చేసిన నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, కలెక్టరేట్ ఏ వో శ్రీధర్, మైనింగ్ ఏ డీ గోవింద రాజు, రాయల్టీ ఇన్స్ పెక్టర్ ప్రతాప్ రెడ్డి, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

**-అక్రమ గోవుల రవాణాపై ఉక్కుపాదం**

**-బార్డర్ చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా -ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట ప్రతినిధి, మే 15**

రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ డాక్టర్ వినీత్ అధికారులను ఆదేశించారు. అక్రమ గోవుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ, వెటర్నరీ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లావ్యాప్తంగా అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, పశువుల రవాణాపై నిఘా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా గోవులను తరలించినా, నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు పోలీసు సిబ్బందితో పాటు వెటర్నరీ వైద్యులు అందుబాటులో ఉండి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా మక్తల్, మద్దూర్, కోస్గి ప్రాంతాల్లో జరిగే సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. పశువుల రవాణాకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన అనుమతి పత్రాలు, “ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్” సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాలో పట్టుబడిన ఆవులు, లేగదూడలను తాత్కాలిక గోశాలల్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో అనుమతి పొందిన వధశాలల్లో మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, వధ అనంతరం మిగిలే వ్యర్థాలను అదే రోజు తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యర్థాల నిర్వహణ కోసం ముందుగానే ప్రత్యేక స్థలాలను గుర్తించాలని ఆదేశించారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.

# మండే ఎండలో జనగణన

పాల్గొంటున్న ఉపాధ్యాయులకు జనగణనే సవాల్‌గా మా రిందంటే అదే సమయంలో బడిబాట కార్యక్రమంలో ఎలా పాల్గొనాలని ఉపాధ్యాయు లు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయుల్లో 90 శాతం మంది జనగణన విధుల్లో పాల్గొంటుండగా, మరో 2శాతం మంది ఉపాధ్యాయులను అదనంగా విధులకు కేటాయించారు. ఇటు జనగణన, అటు బడిబాట కార్యక్రమంలో ఏకకాలంలో ఎలా పాల్గొనాలో అర్థం కావడంలేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. దీనికి తోడు ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యావారోత్సవాల్లో బడిబాట షెడ్యూల్

‘ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమంలో భాగం గా విద్యావారోత్సవాల పేరుతో జూన్ 19వ తేదీ వరకు బడిబాట నిర్వహించేలా విద్యాశాఖ షెడ్యూల్ రూపొందించింది. ఈ నెల 14న ప్రారంభమైన బడిబాటలో ఉపాధ్యాయులంతా పాఠశాలలకు వెళ్లి, పాఠశాలలను అలంకరించి తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. తిరిగి ఈ నెల 21న అంగన్‌వాడీ టీచర్లు, మదర్స్ కమిటీలతో సమావేశం నిర్వహించాల్సి ఉంది. 28వ తేదీన యువత, స్థానిక నాయకులతో సమావేశం ఏర్పాటు చేయాలి. జూన్ 3న గ్రామ సభ, 4న అవగాహన ర్యాలీ, 5న పిల్లలను గుర్తించడం, 6న బడి బయట పిల్లలను గుర్తించడం, 8న నుం చి 10వ తేదీ వరకు ఇంటింటి ప్రచారం, జూన్ 12న వెల్ కండే కార్యక్రమం, 15న సామూహిక అక్షరభ్యాసం, 16న ఎఫ్ఎల్ఎన్ డే, 17న గర్ల్ చైల్డ్ ఇన్‌క్లూసివ్ ఎడ్యుకేషన్‌డే, 18న డిజిటల్ అవేర్నసడే, 19న స్పోర్ట్సుడే కార్యక్రమంతో బడిబాట ముగియనుంది.

హెచ్‌ఎంలపై భారం

ఈ ఏడాది బడిబాట కార్యక్రమం ప్రధానోపాధ్యాయులకు నెత్తిమీద గుదిబండలా మారింది. ఇప్పటికే జనగణనలో ఉన్న ఉపాధ్యాయులను బడిబాట కార్యక్రమంలో ఎలా భాగస్వాములు చేయాలో అర్థంకాక తల పట్టుకుంటున్నారు. ఒకే సమయంలో రెండు విధులు నిర్వహించడమంటే వారి నుంచి ఎలాంటి ఆక్షేపణలు ఎదురవుతాయోనని హెచ్‌ఎంలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఎలాగైనా బడిబాట కార్యక్రమంలో పాల్గొనాలని ఉపాధ్యాయులకు ఇప్పటికే హెచ్‌ఎంలు సమాచారం అందించారు. ఉపాధ్యాయుల భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన బడిబాట లక్ష్యాలను చేరలేమనే కారణంతో ఏం చేయాలో అర్థంగాక పాఠశాలల ప్రధానోపాధాయులు దిక్కుతోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.



# బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

## – అడ్డాకులలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

అడ్డాకుల, మే 15 ( ప్రజా జ్యోతి ) :
అడ్డాకుల మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం మండల అధ్యక్షుడు బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు మాట్లాడుతూ, మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 17 ఏళ్ల బాలిక భవిష్యత్తును నాశనం చేసే విధంగా వ్యవహరించారని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధిత యువతి తన తల్లితో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ గంటల తరబడి నిరీక్షింపజేసి అనంతరం ఫిర్యాదు స్వీకరించారని తెలిపారు. మైనర్ బాలికపై జరిగిన ఘటనకు సంబంధించి పోక్సో కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. మహిళల రక్షణ పేరుతో నినాదాలు ఇచ్చే రాజకీయ పార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు.



బాధిత యువతికి ప్రాణహాని ఉందని, వెంటనే నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సామాజిక, ప్రజాసంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, జిల్లా నాయకులు మనోహర్, మండల కార్యదర్శి ప్రసాద్, నాయకులు రవికుమార్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

### – కేసు నమోదు చేసిన నవాబుపేట్ పోలీసులు

**మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :**
మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ రవాణా, వధ మరియు సరఫరాపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నమ్మదగ్గ సమాచారం మేరకు నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతుల వద్ద నుంచి పశువులను కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించేందుకు, వధించేందుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచినట్లు సమాచారం అందింది. దీంతో నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సంబంధిత వ్యక్తులు చట్టవిరుద్ధంగా పశువులను తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, వారిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పశువులను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.పశువుల అక్రమ రవాణా, వధ మరియు జంతు హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు




తీసుకుంటామని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# “ఎన్నికలు ముగిసే వరకు ధరలు ఆపి.. ఇప్పుడు ప్రజల నడ్డి విరిచారు”

## పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల పై ఎమ్మెల్యే జీఎంఆర్ ఆగ్రహం

దేవరకద్ర/మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా ఉంచి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై భారాలు మోపారని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోల్ల మధుసూదన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే ఇంధన ధరలు పెంచి తెలంగాణ ప్రజలకు మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు.

కేంద్ర మంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తూ పెట్రోల్ ధరలు పెరగవని చెప్పారని, ఇప్పుడు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను అమాంతం పెంచిందని ఆరోపించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచకముందే అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేసేవారని గుర్తుచేశారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో “పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి.. బంగారం కొనొద్దు.. నూనె తక్కువ వాడాలి” అన్న వ్యాఖ్యలు చేసినప్పుడే ధరలు పెంచే ఆలోచన ఉందనే అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెబుతూ ఇప్పుడు యుద్ధాన్ని కారణంగా చూపడం సరికాదని విమర్శించారు. “యుద్ధం ఈరోజు కొత్తగా రాలేదు.. చాలా కాలంగా కొనసాగుతోంది” అని పేర్కొన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ అంశంపై బీజేపీ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.



# విద్య వారోత్సవాల్లో భాగంగా ‘లైబ్రరీ డే’ నిర్వహణ

### – జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్య వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ‘లైబ్రరీ డే’ నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్, పాఠకులు మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.
మెట్టుగడ్డ గ్రంథాలయ భవనం పక్కన నిరుపయోగంగా ఉన్న ఎన్‌సీఎల్పీ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**వనపర్తి, మే 15 (ప్రజాజ్యోతి):**
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆర్. అరవింద్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనుగోలు కేంద్రాలను బీజేపీ రాష్ట్ర నాయకుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బీజేపీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర జాప్యం కారణంగా రైతులు రెండు నెలలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. క్వింటాకు 6 నుంచి 8 కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను నష్టపరుస్తున్నారని విమర్శించారు. అర్హతలేని గుత్తేదారులకు టెండర్లు ఇవ్వడంతో ధాన్యం రవాణాకు సరిపడా లారీలు అందుబాటులో లేవని తెలిపారు. వనపర్తి మార్కెట్ యార్డులో హమాలీల కొరత కారణంగా మొక్కజొన్న, వరి ధాన్యం రాశులు పేరుకుపోయాయని, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించిన తర్వాత కూడా మిల్లర్లు తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అధికారులు ఒక్క కిలో కూడా తరుగు తీసొద్దని సూచించినా మిల్లర్లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అనర్హులకు కేటాయించిన టెండర్లను రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి, కేతూరి బుడ్డన్న, పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్య సంస్థలపై ఫీజ్ నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్.

**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని నారాయణపేట జిల్లాలోని భగత్ సింగ్ నగర్ భగత్ సింగ్ భవన్ లో పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థి తల్లిదండ్రులతో విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేసే పరిస్థితి కొనసాగుతుందనీ అన్నారు. మెజారిటీగా ఆయా ప్రైవేటు విద్యాసంస్థలలో పేద బడుగు బలహీన వర్గాలు మాత్రమే చదువుకునే ఆకాశం ఉంటుందనీ అయినప్పటికీ ముందుగా ప్రైవేట్ యజమాన్యులు అబద్ధపూ ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను ముందుగా అడ్మిషన్ చేయించుకొని తర్వాతకి ముక్కు పిండి మరి అధిక ఫీజులను వసూలు చేసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో కొనసాగుతుంది అని అన్నారు. ఒకపక్క విద్య రంగాన్ని బలోపేతం చేస్తానన్ని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి గారు విద్య రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేయడంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పడిపే స్థితికి చేరుకుందని వారు మండిపడ్డారు. ఒకపక్క ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవడం కోసం చర్యలు తీసుకోకపోవడమే కాకుండా ప్రవేట్ విద్యాసంస్థలకు అనేక పర్మిషన్లు ఇచ్చి వారికి సూత్రధారులుగా నిలిచే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంకొకపక్క విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడమే కాకుండా దాని నిర్మూలించడం కోసం చట్టాలను అమలుపరచే స్థితికి చేరుకుందని అన్నారు.




కాబట్టి ఇప్పటికైనా పర్మిషన్ లేకుండా కొనసాగుతున్న ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అలాగే వారికి ప్రత్యేకంగా ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు పరచాలని వారు అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడం కోసం తగిన చర్యలు ప్రభుత్వమే తీసుకోవాలని దాంతోపాటు విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్ రియాబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ లేని పక్షంలో పి.డి.ఎస్.యు నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు సురేష్,రమేష్ తో పాటు నాయకులు మహేష్,జోగేష్,అనిల్ మరియు మిగతా నాయకులు పాల్గొన్నారు.

# కోటకొండ గ్రామం లో ఘనమైన సంఖ్యతో దాదాపుగా 3000 మంది హిందూ బంధువులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కనీ వినీ ఎరుగని రీతిలో హిందూ సమ్మేళనం






**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

శ్రీ ముకుందా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన మహిళా వక్త శ్రీమతి వాణి సక్కుబాయి ( దుర్గావహిని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ) తమ ప్రసంగం తో అందరినీ మార్గనిర్దేశం చేసారు . సంఘ్ వంద సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా సూచించినటువంటి పంచపరివర్తన అంశాల గురుంచి కూలంకషం గా వివరించడం జరిగింది ... సంఘ్ సూచించిన పంచపరి వర్తన్ని ప్రతి భారతీయుడు పాటించడం వల్ల మన భారత్ ఎప్పటికీ విశ్వగురు గా నిలుస్తుంది అని అన్నారు ... మన హిందూ సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలు అన్ని కూడా మన జీవన శైలి యొక్క మూలాధారలు అని పేర్కొన్నారు... అదే విధంగా ముఖ్య వక్తగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విభాగ్ సంఘ చాలక్ మాననీయ ఏమి రెడ్డి శ్రీనివాస రెడ్డి ప్రసంగించారు ... సంఘ్ ఈరోజు 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని దిగ్విజయంగా భారత మాత సేవలో ముందుకు సాగుతోంది అని ప్రపంచంలో ఏకైక స్వచ్ఛంద సంస్థగా గుర్తింపు పొందింది అని తెలిపారు ... ఈ సందర్భగా సంఘ్ వ్యవస్థాపకులు కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ గారీ జీవిత చరిత్ర ని మరియు వారు స్వాతంత్ర్య ఉద్యమంలోపాల్గొన్న తీరుని వివరించారు ... దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే సరిపోదు అని గ్రహించి హిందూ సంఘటితం కూడా జరగాలనే ఉద్దేశంతో ఆరోజుల్లోనే ఆయన తలచి 1925 లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనే సంస్థ ఈరోజు మహావృక్షంగా కోట్లాది మంది స్వయం సేవకులతో దేశ సేవలో నిమగ్నమైంది అని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా అంబాత్రేయ క్షేత్రం స్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ హాజరవడం జరిగింది. ప్రధాన ఆకర్షణగా నిలిచిన ఆదిత్య పరశ్రీ స్వామీజీ గారు హింద్ సనాతన ధార్మని మించిన గొప్ప తనం , విశిష్టత మరే మతం లో లేదు అని పేర్కొన్నారు ... ఆయన మాట్లాడుతూ హిందూ సంఘటితం లేకపోవడం వల్లనే గతంలో ఇతరులకు బానిసలుగా బ్రతకడం జరిగింది. ఇప్పుడు కూడా ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా మన హిందువులం బానిసలుగా బ్రతుకుతున్నాం అని తెలియజేశారు.

అలాగే రాబోయే ఇతర పండుగ కు ఏ హిందూ కూడా హాజరు కాకుండా అదే ఐదు రోజులపాటు గ్రామంలోని నాభి శిల(బొడ్రాయి)లకు పూజలు నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. అలాగే కోటకొండ మండల కేంద్రంగా ప్రకటించబడుతుందని ఆశీర్వదించడం జరిగింది. కోటకొండ ఏ స్టేట్మెంట్ ఇచ్చిన అది రాష్ట్రలోనే కాకుండా దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుందని ఆయన పేర్కొనడం జరిగింది. కార్యక్రమంలో తను కోటకొండ గ్రామ ప్రజలకు తన ఆశీర్వచనాలను అందజేయడం జరిగింది. మనం అంతా మన మడిలో ఉండే తారతమ్యాలని వీడాలని , అంటరానితనం , అస్పృశ్యత నిర్మూలన జరగాలని సూచించారు. స్వామిజి అమ్మ వారి కృపాకటాక్షాలు కోటకొండ జనులపై ఉండాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు సంఘ చాలక్ వసంతం వెంకటేష్ గారు , ఖండ సంఘ్ కార్యవాహ మ్యాడం లక్ష్మణ్ , నారాయణపేట నగర సంఘ్ చాలక్ మదన్మోహన్ రెడ్డి , ఊట్కూర్ ఖండ సంఘ్ చాలక్ రాంరెడ్డి ఉపమండల సంయోజక్ సాక రవికుమార్ గారు, బీజేపీ రాష్ట్ర నాయకులు రథంగపండు రెడ్డి బీజేపీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ పగడాకుల శ్రీనివాసులు , బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కెంచె శ్రీనివాసులు , కొల్లంపల్లి బీజేపీ నాయకులు వెంకట్రాములు

కోటకొండ గ్రామ సర్పంచ్ ఈడ్గి వెంకట్రాములు గౌడ్ ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్ ., కోటకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రభంజన్ రావు , తిర్మలాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య ,ఉపసర్పంచ్ ఆర్ల రాజు , అభంగపూర్ సర్పంచ్ రవి ,ఉప సర్పంచ్ రాధాకృష్ణ , బండగొండ సర్పంచ్ రామచందర్ ఉపసర్పంచ్ , బొమ్మన్ పహాడ్ సర్పంచ్ గవినోళ్ల చంద్రకళ , ఉప సర్పంచు కుమ్మరి లక్ష్మి సంతోష్ , ఉతకుంట తండా వసర్పంచ్ వెంకట్ నాయక్ , ఉప సర్పంచ్ హర్యా నాయక్ గారు , మేక హనుమాన్ తండా శ్రీధర్ నాయక్ ,ఉపసర్పంచ్ సురేందర్ నాయక్ మరియు ఈ గ్రామాల వార్డు మెంబర్లు ప్రముఖులు హాజరయ్యారు... హిందూ సమ్మేళనం కమిటీ సభ్యులు , స్వయం సేవకులు బిజెపి , , బీజేవైఎం నాయకులు కార్యకర్తలు , స్వయం సేవకుకు ప్రముఖులు పాల్గొన్నారు ,కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి కోటకొండ ఉపమండలలోని తిరుమలాపూర్ ,బండగొండ ,అభంగాపూర్, మేకహనుమాన్ తండా ఊట కుంట తండా , బొమ్మనుపాడు వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన హిందూ బంధువులకు హిందూ సమ్మేళనం కమిటీ తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా జరిగేందుకు కృషి చేసిన కోటకొండ గ్రామంలోని ప్రతీ ఒక్కరికి పేరు పేరు నా ధన్యవాదాలు తెలియజేశారు ...

# దొడగుంటపల్లి మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**వనపర్తి, మే 15 (ప్రజాజ్యోతి):**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ (చెన్నప్ప కుమారుడు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ (ఆంజనేయులు కుమారుడు), కార్యదర్శిగా కే. కృష్ణయ్య (బాలయ్య కుమారుడు), కోశాధికారిగా నందమోని వెంకటయ్య (కరెన్న కుమారుడు) ఎన్నికయ్యారు. జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోపాల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి. ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి. శ్రీనివాసులు, బి. సైదులు, డి. కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పిలుపుమేరకు ప్రధాని బాటలో అందరము నడుద్దాం దేశ ప్రగతికి బాటలు వేద్దాం.

## -రఘువీర్ యాదవ్

**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ న్యాయవాది పిలుపుదేశ ఆర్థిక భద్రతా దృష్ట్యా ఒక సంవత్సరం పాటు ప్రతి వ్యక్తి ప్రతి కుటుంబం ఽ ప్రభుత్వ ఉద్యోగు లు నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులు ఆర్థిక క్రమశిక్షణ పాటించి, విదేశీ మారక ద్రవ్యము నిల్వలు నిలుపుకోవాలని, అందుకోసం పెట్రోల్ వాడకాన్ని క్రమంగా తగ్గించుకోవాలని, కనీసం ఒక స్సంవత్సరం పాటు బంగారు కొనుగోళ్ళు బందు చేయాలని మే 10వ తేదీన పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభలో ప్రజలకు పిలుపునివ్వడమే కాకుండా 13 వ తేది నుండే తన కన్వాయ్ లోనుండి దాదాపు 9 కార్లను తప్పించి 2 కార్లతో పర్యటిస్తున్నారు.

ఆయన బాటలో ఆయన మంత్రివర్గ సభ్యులు కేంద్ర మంత్రులు కూడా కాన్వాయ్ ఖర్చును తగ్గించి మరియు దేశంలోని బిజెపి పాలిత ముఖ్యమంత్రి తో పాటు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ ఆర్థిక క్రమశిక్షణ బాటలు నడుస్తున్నందుకు చాలా సంతోషకరమైన విషయం.

కేవలము ప్రధాని ఆయన మంత్రులు ముఖ్యమంత్రులు అధికారులు అనధికారులు తోపాటు ప్రజలందరూ స్వచ్ఛందంగా ప్రధాని పిలుపునందుకొని ఆర్థిక క్రమశిక్షణలో బాటలు నడిచి దేశ విదేశీ మార్గ నిలువలను నిలుపుకొని పక్షమాసియా యుద్ధ భయాలను బయటపడదా.



# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా బండి సాయి భగీరథ నీ తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత బి.నరసింహ సిపిఐ ఎం ఎల్ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కాశీనాథ్ మాట్లాడుతూ హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ 17ఏళ్ల మైనర్ బాలికపై మద్యం తాగించి హత్యాచారం జరిగిన విషయం పై ఇంకా స్పందించడం లేదు లేదు అన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పొక్సో కేసు వ్యవహారంలో పోలీసులు విచారణ జరిపి అరెస్ట్ చేయాలని, గతంలో ప్రచార మధ్యమాలలో తోటి విద్యార్థులపై దాడులు చేసినట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. దీన్నికూడా పరిగణలోకి తీసుకొని పొక్సో తో పాటు రౌడీ సీట్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. సాధారణంగా మైనర్ బాలికపై ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడినట్టు ఫిర్యాదులు అందిన వెంటనే ఆరోపణలు ఎదుర్కొనే వ్యకిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, సదరు వ్యక్తిని పిలిపించి విచారిస్తారనీ, బాధితురాలి నుంచి ఫిర్యాదు అందిన తర్వాత వారి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసుకొని, ఆమె ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అవసరమైతే సెక్షన్లను కూడా మారుస్తారని, బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని విచారించి తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు. బండి భగీరథ్ కేసు వ్యవహారంలో చూపిస్తున్న ఉదాసీనత సామాన్యులపై మాత్రం కనిపించదని తెలిపారు. లైంగిక దాడి కేసు లేదా పొక్సో కేసు నమోదైనప్పుడు వెంటనే ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తిని విచారణ పేరుతో స్టేషన్ లో ఉంచుతారు కానీ తాజా కేసులో మాత్రం పోలీసులు బాధిత కుటుంబానికే సినిమా చూపిస్తున్నారనే ఆరోపణలు




వినిపిస్తున్నాయని, లైంగిక వేధింపులకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న భగీరథ్‌పై ఎఫ్ఐఆర్ నమోదై 8 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు కనీసం విచారించే సాహసం పోలీసులు చేయలేదని అన్నారు. అధికారంలో ఉన్నోడు తప్పు చేస్తే పోలీసులు వ్యవహరించే తీరు విస్మయానికి గురించేస్తుందని అన్నారు. వెంటనే బండి భగీరథ్ ను అరెస్ట్ చేసి శిక్షించాలని, బాధ్యత గల అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొడుకును తప్పు నుండి కాపాడుకోవాలనే ప్రయత్నం లో బాలిక తల్లి, దండ్రులను భయబ్రాంతులకు గురించేసిన కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు నారాయణ, హాజీ మలాంగ్, వెంకట రాములు, పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, టి యు సి ఐ జిల్లా నాయకులు భీమేష్, పి వై ఎల్ జిల్లా నాయకులు కృష్ణ, పి డి ఎస్ యు వెంకటేష్, జిల్లా సహా కార్యదర్శి రాజు, పార్టీ నాయకులు మహేష్, రవి, రాము తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## ఎల్ఐసి లియాఫి ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

**గద్వాల (ప్రజా జ్యోతి) మే 15:**

ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
లియాఫి యూనియన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.మోహన్ రావు పాల్గొని ఆరోగ్య పరిరక్షణపై పలు ముఖ్య సూచనలు చేశారు.డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం మనం తీసుకునే ప్రతి ఆహారంలో కొంతమేర కాలుష్యం ఉంటోందని,అందువల్ల ప్రతి మూడు నెలలకు ఒకసారి శరీర పరీక్షలు చేయించుకోవడం అవసరమని తెలిపారు. గుండె,ఊపిరితిత్తులు, కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.జంక్ ఫుడ్, మైదా పదార్థాలను తగ్గించి,ప్రతిరోజూ వ్యాయామం చేయాలని చెప్పారు.అలాగే లిఫ్ట్‌లకు బదులుగా మెట్లు ఎక్కడం అలవాటు చేసుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా రాగి లేదా స్టీల్ బాటిళ్లలో నీరు తాగడం మంచిదని వివరించారు.ఈ సందర్భంగా ఐసీఈయు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ,పిలుపు అందుకున్న వెంటనే వచ్చి



ఉచితంగా ఆరోగ్య సలహాలు అందించిన డాక్టర్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకున్నదని, ఆస్పత్రులకు వెళ్లాలంటే సమయం,డబ్బు రెండూ అవసరమవుతున్నాయని పేర్కొన్నారు.అలాంటి సమయంలో ఏజెంట్ల ఆరోగ్యం,వారి కుటుంబాల సంక్షేమం కోసం డాక్టర్ మోహన్ రావు సహనంతో, ఆప్యాయంగా సూచనలు ఇవ్వడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్ డాక్టర్ మోహన్ రావును శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గద్వాల లియాఫి నాయకులు, ఏజెంట్ మిత్రులు దాదాపు 60 మంది పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏవోకు వినతి

**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు సెంటర్లో రైతులు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న సందర్భంలో కలెక్టరేట్ ఏవో గారి దృష్టికి వినతి పత్రం ద్వారా తెలపడం జరిగినది ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో కొనుగోలు సెంటర్లలో హమాలి చార్జీలు ఒక్కో సెంటర్లో ఒక్కో విధంగా కోస్గిలో బస్తాకి 20 రూపాయలు హమాలి తీసుకుంటున్నారు అలాగే కిలో 50 గ్రాములు తరుగు రైతుల దగ్గర తీసుకుంటున్నారు సెంటర్లో తూకాలు అయిన తర్వాత రైతులకు బిల్ ఇవ్వడం లేదు అలాగే బిల్ చేయడం లో ఆలస్యం జరుగుతున్నది కావున అన్ని సెంటర్లో హమాలీ చార్జీలు ఒకే విధంగా ఉండాలని 650 గ్రాములు మాత్రమే తరుగు తీయాలని రైతంగపరంగా భారతీయ కిసాన్ సంఘం కలెక్టర్ ఏవో దృష్టికి తీసుకుపోవడం జరిగినది అలాగే ఇట్టి విషయాన్ని పౌర సరఫరాల శాఖ డిఎస్ఓ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగినది డీఎస్ఓ గారు స్పందించి సెంటర్ వాళ్లకు రైతులను ఇబ్బంది కాకుండా చూడాలని తెలపడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వెంకోబా బికేస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహా కార్యదర్శులు ప్రభు మిస్కిన్, మరియు మహిపాల్ రెడ్డి, జిల్లా కోశాధికారి రంగారెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, నారాయణపేట మండల ఉపాధ్యక్షులు ఈరప్ప, పగిడి మారి గ్రామ అధ్యక్షులు నాగార్జున, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కోస్గి మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది



# పుస్తకాల ద్వారా జ్ఞానావృద్ధి




**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల కేంద్రంలోని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ భాగంగా విద్యా వారో త్సవాల్లో భాగంగా శుక్రవారం రోజు గ్రంథాలయ పుస్తక పఠనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నరసింహ గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విజ్ఞానం పెంపొందించుకోవచ్చు. అలాగే విద్యార్థులు పుస్తక పఠనం వల్ల అవగాహన పెంచుకొని పోటీ ప్రపంచంలో ముందు ఉంటారని అన్నారు. అలాగే మండల విద్యాధికారి శ్రీ నరసింహ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విద్యార్థులు నీతి కథలు చదవడం వల్ల సమాజంలో మంచి వ్యక్తులుగా రూపొందించుకుంటారని అన్నారు.విద్యార్థులు యువకులు పుస్తకాలు చదవడం వల్ల విద్యార్థులు యువకులు కొత్త విషయాలు నేర్చుకుని మంచి వ్యక్తులుగా ఉంటారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తూముకుంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, రిటైర్డ్ టీచర్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి వార్డు సభ్యులు మరియు సి.ఆర్పి.లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విద్యార్థుల సమగ్ర వికాసం

ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత




**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నారాయణపేట పట్టణ కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత మాట్లాడుతూ విద్యార్థులను పుస్తక పఠనం వైపు మళ్లించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని అన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో సమగ్ర వ్యక్తిత్వ వికాసంతో పాటు మానసిక అభివృద్ధి కూడా జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులలో చదివే అలవాటు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రంథాలయాన్ని క్రమం తప్పకుండా సందర్శించే అధ్యాపకులు, విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించారు. గ్రంథాలయ ఇంచార్జ్ ఉదయ్ కుమార్ పుస్తకాల ప్రాముఖ్యత, వాటి విలువలను వివరించారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించే మంచి మిత్రులని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఏ. భాస్కర్ రెడ్డి, డా. సీహెచ్ శంకర్, డా. శఫీక్, విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, కురుమయ్య, సంగీత పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని ఆసక్తి కనబరిచారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

వడ్డేపల్లి మే 15(ప్రజా జ్యోతి):వడ్డేపల్లి గ్రామానికి చెందిన కురువ పెద్ద వెంకటేశ్వర్లుకు 29 సంవత్సరాల క్రితం కొంతలపాడు గ్రామానికి చెందిన కురువ పద్మావతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం పద్మావతి భర్తతో గొడవపడి ఇద్దరు కుమార్తెలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది.అప్పటి నుంచి వెంకటేశ్వర్లు భార్యను తిరిగి సంసారానికి రావాలని పలుమార్లు వేడుకున్నప్పటికీ ఆమె రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ విషయమై మనస్తాపానికి గురైన వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు.గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే చికిత్స పొందుతూ శుక్రవారం కోలుకోలేక మృతి చెందాడు.మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శాంతినగర్ ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

## కె కాశీనాథ్ సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు

**నారాయణపేట ప్రతినిధి మే 15 ప్రజా జ్యోతి**

అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల కార్యదర్శి నర్సింలు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కే కాశీనాథ్ పాల్గొని మాట్లాడారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందన్నారు. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు అధికమై, నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సమయంలో ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాలను మరింత సంక్షోభంలోకి నెడుతోందన్నారు.

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో పెద్దగా పెరుగుదల లేకపోయినా దేశంలో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత, యుద్ధ వాతావరణం, పెద్ద దేశాల ఆధిపత్య రాజకీయాల కారణంగా పేద దేశాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న యుద్ధోన్మాద విధానాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. అలాంటి పరిస్థితులపై భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకోకుండా ప్రజలపై పన్నుల రూపంలో భారం మోపడం దురదృష్టకరమన్నారు.

దేశవ్యాప్తంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఇంధన ధరల పెంపుకు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్నామని, దాంట్లో భాగంగానే నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నిరసన చేపట్టామని తెలిపారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ, అభంగాపూర్ నారాయణ, జి వెంకట్ రాములు, హాజీ మల్లగ్, కృష్ణ, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు"

### - బాదేపల్లి గ్రంథాలయంలో ఘనంగా గ్రంథాల దినోత్సవం నిర్వహణ

**జడ్చర్ల, మే 15:శ్రీ ( ప్రజా జ్యోతి )**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా బాదేపల్లి గ్రంథాలయంలో శు క్రవారం గ్రంథాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి పాఠకులకు వివిధ రకాల గ్రంథాలను పరిచయం చేశారు.




కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులు, యువతతో పాటు సాధారణ ప్రజలకు జ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానం పెంపొందుతాయని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీమతి లక్ష్మి మాట్లాడుతూ గ్రంథాలయంలో విజ్ఞాన సర్వస్వాలు, పోటీ పరీక్షల గ్రంథాలు, సాహిత్య పుస్తకాలు తదితరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గం గ్రంథాలయంలోని జ్ఞాన భాండాగారాన్ని వినియోగించుకోవాలని కోరారు.

కమిటీ కార్యదర్శి మహేశ్వర్ గ్రంథాలయ అభివృద్ధితో పాటు ప్రజా పాలన -- ప్రగతి కార్యక్రమాల ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రశేఖర్, గ్రంథాలయ అధికారి లక్ష్మి, కమిటీ కార్యదర్శి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**గండేడ్ మే 15(ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శశిభూషణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ చరణ్ తేజ్ పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పంట మార్పిడి విధానాన్ని పాటించాలని సూచించారు. మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న వరి రకాలైన సన్న రకాలలో ఆర్ఎన్ఆర్--15048, హెచ్ఎంటీ--1638లను, దొడ్డు గింజ రకాలలో ఎంటీయూ--1010, కేఎన్ఎమ్--118 వంటి రకాలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

వరి పంటలో రైతులు పాటించాల్సిన మెలకువలు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే విధానాలు, సేంద్రియ వ్యవసాయం, జీవన ఎరువుల వినియోగం, చౌడు భూముల యాజమాన్యం గురించి వివరించారు. అలాగే రసాయన మందుల పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల్లో చీడపీడల నివారణ, ఎరువుల సమతుల్య వినియోగం, వాతావరణానుకూల వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రీయ సమాధానాలు ఇచ్చి ఆధునిక సాగు విధానాలను వివరించారు. వ్యవసాయ శాఖ ఏఓ జి. రాధమ్మ మాట్లాడుతూ రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే దిగుబడులు పెరిగి ఆర్థికంగా లాభపడతారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఏఈఓలు సమత, శివలీల, గ్రామ సర్పంచులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.




# అతిగా మాట్లాడితే పనులు చేయం రిక్వెస్ట్ చేయాలి

### -ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది వ్యాఖ్యలపై ప్రజల ఆగ్రహం
### -ప్రజలకు సేవలు అందించాల్సిన ఎమ్మార్వో కార్యాలయంలో కొంతమంది సిబ్బంది వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 15:**

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల ఎమ్మార్వో ఆఫీస్ లో క్యాస్ట్,ఇన్కమ్ ధ్రువపత్రాల కోసం వచ్చిన ప్రజలతో కంప్యూటర్ సంబంధిత సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.పనుల పురోగతి గురించి ప్రశ్నించిన ప్రజలతో మీరు అతిగా మాట్లాడితే పనులు చేయం.రిక్వెస్ట్ చేయాలి అంటూ హెచ్చరిక ధోరణిలో మాట్లాడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.మీరెవరు అడగడానికి.నువ్వేమైనా లీడర్వా? నువ్వేమైనా జీతం ఇస్తున్నావా నేను కాదు చేసేది అని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారు అంటూ ప్రజలను అవమానించే రీతిలో స్పందిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా పనులు పూర్తికావడం లేదని, రిక్వెస్ట్ చేసిన తర్వాత మాత్రమే స్పందిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ,కొంతమంది సిబ్బంది అధికార అహంకారంతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇలాంటి ఘటనలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి,ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

""ఇటి విషయంపై""" ఎమ్మార్వోకి ,ఆర్ ఐ కి చరవాణిలో తెలపగా ఎమ్మార్వో,ఆర్ఐ మాట్లాడుతూ,ఇలాంటివి ప్రజలకు ఇబ్బందులు రాకుండగా చూసుకుంటామని సమాధానం తెలపడం జరిగింది.

# ఘనంగా బోరు కృష్ణయ్య టీచర్ జన్మదిన వేడుకలు

**గండిడ్ మే 15 (ప్రజా జ్యోతి)**

ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత బోరు కృష్ణయ్య టీచర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు దేశయపల్లి గేట్లో జర్నలిస్టులు, ప్రజాసంఘాల నాయకులు ఆయా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానం చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ అన్యాయం జరుగుతుందంటే అక్కడ ఎదురు నిలబడి అన్యాయాన్ని ప్రశ్నించి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ న్యాయం వైపు ఉండి పోరాడగలిగే వ్యక్తి బోరు కృష్ణయ్య టీచర్ అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఆశన్న, మూస నరసింహ,ఉపాధ్యాయులురమేష్,వివేకానంద, వెంకటయ్య, వెంకట్ రాములు,రాము రావణ్ ధర్మ, బాబు, ఉమ్మడి గండీడ్ మండల జర్నలిస్టులు, ఆయా గ్రామాల బహుజన సంఘాల నాయకులు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు

